క్లుప్తంగా

అభ్యంతరాలు తెలపండి


మాట్లాడుతున్న ఆర్డీఓ రాజేందర్‌గౌడ్

సత్తుపల్లి: సత్తుపల్లి నియోజకవర్గంలో కొత్తగా కొన్ని పోలింగ్ బూతులు పెరిగాయని, ఏమైనా మార్పులు, చేర్పులు ఉంటే అభ్యంతరాలను తెలియజేయాలని కల్లూరు ఆర్డీఓ రాజేంద్రగౌడ్ అన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో శనివారం అఖిలపక్ష సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో పుచ్చకాయల సోమిరెడ్డి, మట్టా ప్రసాద్, బొంతు భాస్కర్ రావు పాల్గొన్నారు.

ఉపాధిహామీ సోషల్ ఆడిట్


మాట్లాడుతున్న ఏపీడీ శ్రీను

ముదిగొండ: ముదిగొండలోని రైతు వేదికలో శనివారం ఉపాధిహామీ 17వ ఓపెన్ ఫోరం నిర్వహించారు. గత ఏడాది కాలంలో ముదిగొండ మండలంలోని వివిధ పనుల నిమిత్తం జరిగిన చెల్లింపులు, కూలీల ఖాతాల జమ, తప్పుల తడకగా ఉండడంతో అధికారులు.. ఉపాధిహామీ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రికార్డులు పూర్తిస్థాయిలో లేకపోవడంతో జరిమానగా రూ.34వేలు, క్యాలిక్‌లేషన్ తప్పులు ఉన్నవాటికి రూ.32వే లు రికవరీ చేయనున్నట్లు అడిషనల్ పీడీ సీహెచ్ శ్రీను తెలిపారు. కార్యక్రమంలో ఏపీడీ శ్రీదేవి, డీబీఓ సక్రీయ, క్వ్యూసీ శ్రీను, ఎంపీడీఓ బాస్కర్‌రావు, ఏపీఓ రంగనాయకమ్మ, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

భూభారతి సదస్సుల్లో 3,040 దరఖాస్తులు

ఎర్రుపాలెం: మండలంలోని రెవెన్యూ గ్రామాల్లో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సుల్లో రైతులు వారి సమస్యలపై 3,040 దరఖాస్తులు అందజేశారని తహసీల్దార్ ఎం.ఉషాశారద తెలిపారు. కార్యాలయంలో శనివారం ఆమె మాట్లాడుతూ రెండు బృందాల నేతృత్వంలో ఈనెల 3నుంచి 20వ తేదీ వరకు సదస్సులు నిర్వహించామని వెల్లడించారు. భూములకు సంబంధించి వివిధ సమస్యలపై అందిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయగా, క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో ఆర్‌ఐలు రవికుమార్, రాజశేఖర్, సీనియర్ అసిస్టెంట్ శిరీష పాల్గొన్నారు.

'కరోడ్‌పతి' ఏజెంట్‌కు సత్కారం


నరసింహారావును సత్కరిస్తున్న ఎల్‌ఐసీ డివిజనల్ మేనేజర్లు

కొణిజర్ల: ఎల్ఐసీ ఏజెంట్‌గా పని చేస్తున్న మండలంలోని తనికెళ్లకు చెందిన తేజావత్ నరసింహారావును కరోడ్ పతి ఏజెంట్‌గా శనివారం ఘనంగా సత్కరించారు. ఖమ్మంలోని ఎల్ఐసీ డివిజనల్ కార్యాలయంలో సీనియర్ డివిజనల్ మేనేజర్ సుధీర్ బాబు, వరంగల్ మార్కెటింగ్ మేనేజర్ గోపాలకృష్ణ డివిజనల్ మేనేజర్ డి.బాలాజీ నాయక్, డెవలప్‌మెంట్ ఆఫీసర్ సీహెచ్ సీతారామయ్యలు.. నరసింహారావును శాలువ, జ్ఞాపికతో సత్కరించారు. ఈ సందర్భంగా మేనేజర్లు మాట్లాడుతూ.. ఎల్‌ఐసీలో అనేక రకాల పాలసీల సేకరణలో నిబద్ధతతో పని చేసి గోల్డు మెడల్ సాధించిన నరసింహారావు అభినందనీయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎల్ఐసీ అడ్వైజర్లు పాల్గొన్నారు.

ముత్యాలమ్మకు జలాభిషేకం


అమ్మవారికి పూజలు చేస్తున్న మహిళలు

తల్లాడ: వర్షం కురవాలని శనివారం మండలంలోని మల్లారం గ్రామస్తులు ముత్యాలమ్మకు జలాభిషేకం చేశారు. గత పది రోజులుగా వర్షం కురవక పోవడంతో పొలంలో వేసిన పత్తి గింజలు మొలక రాలేదనీ, మొలక వచ్చిన పత్తి మొక్కలు వడబడి పోతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. దీంతో గ్రామానికి చెందిన మహిళలు ఊరు బయట ఉన్న ముత్యాలమ్మ దేవాలయం వద్దకు బిందెలతో వెళ్లి.. వర్షాలు కురవాలని జలాభిషేకం చేశారు.


ఏన్కూరు: గురుకులంలో యోగాసనాలు వేస్తున్న బాలురు


కల్లూరు: యోగా చేస్తున్న వాకర్స్ సభ్యులు, ఉద్యోగులు, విద్యార్థులు

యోగాతో ప్రశాంతత

ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం


మధిర: సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో యోగా చేస్తున్న న్యాయవాదులు

యోగాతో ఆరోగ్యవంతంగా ఉండటంతో పాటుగా మానసిక ప్రశాంతత లభిస్తుందని పలువురు వక్తలు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాలయాల్లో, కార్యాలయాల్లో విద్యార్థులు, అధికారులు, రాజకీయ నాయకులు యోగాసనాలు వేశారు. యోగా గురువులు, ప్రముఖ సంస్థల బాధ్యులు ప్రాణాయామం, సూర్య నమస్కారాలు తదితర యోగాసనాలు నేర్పించి, యోగా యొక్క విశిష్టతను వివరించారు. యోగాను జీవన విధానంలో ఒక భాగంగా చేసుకునే దిశగా పునుకోవాలన్నారు. పలుచోట్ల యోగా సభ్యులు గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. – సాక్షి నెట్‌వర్క్


సత్తుపల్లిటౌన్: 6వ అదనపు జిల్లా జడ్జి ఎం.శ్రీనివాస్, జూనియర్ సివిల్‌జడ్జి సాయినాగసుమబాల


తల్లాడ హైస్కూల్‌లో యోగాసనాలు వేస్తున్న అధికారులు, ఉపాధ్యాయులు


సత్తుపల్లిరూరల్: గంగారం బెటాలియన్‌లో యోగా చేస్తున్న కమాండెంట్ ఎన్.పెదబాబు, ఉద్యోగులు


వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యోగా చేస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు


సత్తుపల్లి: యోగా చేస్తున్న బీజేపీ నాయకుడు రామలింగేశ్వరరావు, తదితరులు


చింతకాని: నాగులవంచలో యోగా చేస్తున్న విద్యార్థులు


కొణిజర్ల: పీహెచ్‌సీలో.. ఉద్యోగులు, స్థానికులు


ఎర్రుపాలెం: మామునూరులోని అంగన్‌వాడీ కేంద్రంలో..


వైరారూరల్: గొల్లపూడిలో..


కారేపల్లి హైస్కూల్‌లో..


వైరా: దత్త సాయి కల్యాణ మండపంలో సూర్యాసనాలు వేస్తున్న మహిళలు


కొణిజర్ల: తనికెళ్ల పాఠశాలలో యోగా చేస్తున్న బాలికలు


వైరాలో ర్యాలీ నిర్వహిస్తున్న యోగా సాధకులు


బోనకల్‌లో..


ముదిగొండ: యోగా చేస్తున్న వైద్య సిబ్బంది

విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట


అవగాహన కల్పిస్తున్న ఏడీఈ అనురాధ, ఏఈ అనూష

ఎర్రుపాలెం: మండలంలోని నర్సింహాపురం గ్రామంలో శనివారం విద్యుత్ శాఖాధికారులు పొలం బాట నిర్వహించారు. మధిర ఏడీఈ అనురాధ, స్థానిక విద్యుత్ ఏఈ జి.అనూష రైతులకు అవగాహన కల్పించారు. రైతులు విధిగా విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలన్నారు. అధికారికంగా విద్యుత్ సర్వీస్ కనెక్షన్లు పొందిన వారు మాత్రమే ట్రాన్స్‌ఫార్మర్ల మీద లోడు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో లైన్‌మెన్ పుల్లయ్య, జెఎల్ఎం అనంత్‌రావు, రైతులు వెంకట్రామిరెడ్డి, పుల్లయ్య, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేసు నమోదు

చింతకాని: మండలంలోని మత్కేపల్లి గ్రామానికి చెందిన సంపంగుల గణేష్‌పై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శనివారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన సోమపొంగు కోటేశ్వరరావు బావ సురేష్‌తో శుక్రవారం రాత్రి గణేష్ గొడవ పడుతుండటంతో అడ్డుగా వెళ్లిన కోటేశ్వరరావును గణేష్ కర్రతో కొట్టాడు. దీంతో ఎడమ చేతికి గాయమైంది. శనివారం కోటేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగుల్‌మీరా తెలిపారు.

విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ


ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేస్తున్న ఏఎస్సై దంపతులు

ముదిగొండ: మండలంలోని న్యూలక్ష్మీపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శనివారం ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. ముదిగొండ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఏఎస్సై ఎం.సూర్యనారాయణ దంపతులు ఒకటి నుంచి ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులకు భోజనం ప్లేట్లు, గ్లాసులు అందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్


మధిర: బీఆర్‌ఎస్ కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న లింగాల కమల్‌రాజ్, నాయకులు


సత్తుపల్లిలో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

మధిర: తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ అని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ లింగాల కమల్‌రాజ్ అన్నారు. శనివారం మధిర బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నాగేశ్వరరావు, భాస్కర్‌రెడ్డి, వెంకట అప్పారావు, ఉమామహేశ్వరరెడ్డి, నాగబాబు, సత్యంబాబు, ఖాదర్, అబ్దుల్ ఖురేషి, శ్రీనివాసరావు, రాంబాబు, కృష్ణనాయక్, శ్రీనివాసరావు, రామారావు, సైదా తదితరులు పాల్గొన్నారు.


సత్తుపల్లిరూరల్: సత్తుపల్లిలోని సృజన కార్యాలయంలో శనివారం జయశంకర్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సృజన ప్రధాన, ప్రచార కార్యదర్శులు రామకృష్ణ, బి.మధుసూదన్ రాజు.. విద్యార్థులతో కలిసి జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ అసెంబ్లీ ఆవరణలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం ఏర్పాటు చేయాన్నారు. కార్యక్రమంలో సృజన నిర్వాహకులు నాగేశ్వరరావు, పిచ్చయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆత్మగౌరవాన్ని చాటిన ఎన్‌టీఆర్


బోనకల్: రాయన్నపేటలో ఎన్‌టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన నాయకులు

బోనకల్/ఎర్రుపాలెం/వైరారూరల్: తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచ దేశాలకు చాటిన ఘనత దివంగత ముఖ్యమంత్రి ఎన్‌టీఆర్‌కే దక్కుతుందని టీడీపీ నాయకుడు బక్కని నరసింహులు తెలిపారు. బోనకల్ మండలం రాయన్నపేటలో శనివారం ఎన్‌టీఆర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. అలాగే, వైరా మండలం ఖానాపురంలో ఎన్‌టీఆర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ ఆవిష్కరించి అన్నదానాన్ని ప్రారంభించారు. అంతేకాక ఎర్రుపాలెం మండలం భీమవరంలో సైతం ఎన్‌టీఆర్ విగ్రహాన్ని బక్కని నరసింహులు ఆవిష్కరించారు. ఈకార్యక్రమాల్లో నాయకులు వాసిరెడ్డి రామనాథం, నన్నూరు నర్సిరెడ్డి, రావుట్ల సత్యనారాయణ, నందమూరి సత్యనారాయణ, కిలారు శ్రీనివాసరావు, తూము పురుషోత్తంరావు, కోరబాడు వెంకటేశ్వర్లు, కనగాల సాంబశివరావు, కరుణాకర్, అప్పారావు, సీతయ్య, రజిని, సత్యవతి, రాణి, దోమందల సామేలు, కూరపాటి వెంకటేశ్వర్లు, కనగాల సాంబశివరావు, కాపా కృష్ణమోహన్, చెరుకూరి రాజేశ్వరరావు, కేతినేని హరీష్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సిద్ధం


మాట్లాడుతున్న గోపాలరావు

మధిర: స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా సమస్యలే రాజకీయ ఎజెండాగా సీపీఎం పార్టీ పోటీకి సిద్ధంగా ఉంటుందని పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు తెలిపారు. శనివారం మధిరలోని బోడేపూడి భవన్‌లో నిర్వహించిన సీపీఎం మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. డబ్బు, మద్యం, తప్పుడు హామీలు, అధికార బలంతో బూర్జువా పార్టీలు పోటీ చేస్తున్నప్పటికీ నియోజకవర్గంలో నీతివంతమైన పరిపాలన అందించటం కమ్యూనిస్టులకే సాధ్యమవుతుందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కమ్యూనిస్టు అభ్యర్థులను అధిక స్థానాల్లో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి సైదులు, నాయకులు ఉపేందర్‌రావు నాయుడు, శ్రీరాములు, సాహెబ్, మధు, వెంకాయమ్మ, ధనలక్ష్మి, రమణ, శ్రీనివాస్, మహేందర్, గోపినాద్, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలో ఆన్-క్యాంపస్ రిక్రూట్‌మెంట్

సత్తుపల్లిరూరల్: గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం బీటెక్ చివరి సంవత్సరం విద్యార్థులకు ఆన్ క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. 152మంది విద్యార్థులు హాజరైనట్లు కళాశాల ప్లేస్‌మెంట్ అధికారి డాక్టర్ డి.కృష్ణారెడ్డి తెలిపారు. హైదరాబాద్ విజన్‌టెక్ అకాడమి ప్రతినిధులు ఎం.వంశీకృష్ణ, హెచ్‌ఆర్ మేనేజర్ రాజ్యలక్ష్మి, ఎన్.రీతిక నిర్వహించారు. రాతపరీక్ష, గ్రూప్ డిస్కర్షన్ ద్వారా 15మంది ఎంపికై నట్లు తెలిపారు. వీరికి సంవత్సరానికి రూ.3.50 నుంచి రూ.8 లక్షల వరకు వేతనం ఉంటుందన్నారు. ఎంపికైన విద్యార్థులను ట్రస్టీ బండి అన్విద, కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఊటుకూరి శేషారత్నకుమారి, విభాగాధిపతులు అభినందించారు.

కల్లూరుగూడెం లింక్ కెనాల్ పూర్తి చేయాలి


కల్లూరుగూడెం లింక్ కెనాల్‌ను పరిశీలిస్తున్న వేంసూరు ఆర్ఐ, రైతులు

సాక్షి ఎఫెక్ట్..

వేంసూరు: కల్లూరుగూడెంలోని రెండు చెరువుల కింద ఉన్న 600 ఎకరాల ఆయకట్టుకు దశాబ్ద కాలం నుంచి సాగునీరు అందకపోవడంతో.. సమస్య ను జూన్ 21న సాగు సాగేదెలా..? అని 'సాక్షి' లో ప్రచురించిన విషయం తెలిసిందే. దీంతో రైతులు శనివారం ఆ కథనాన్ని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించి మంత్రి కల్లూరుగూడెం లింక్ కెనాల్‌ను పూర్తిచేయడంతో పాటు బేతుపల్లి ప్రత్యామ్నాయ కాలువ పూడిక పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్, ఆర్డీఓ లకు ఆదేశాలు జారీచేశారు. దీంతో రెవెన్యూ సిబ్బంది, రైతులతో కలిసి లింక్‌కెనాల్ ను పరిశీలించారు.

నూతన విద్యా సంవత్సరానికి ప్రవేశ ఉత్సవాలు

కల్లూరు: కల్లూరులోని లెమర్ సొసైటీ సెయింట్ మైఖేల్ హైస్కూల్ ఆధ్వర్యంలో 2025–26 నూతన విద్యా సంవత్సరానికి స్వాగతం పలుకుతూ విద్యార్థులతో శనివారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. పూర్వ మరియు నూతన విద్యార్థులకు చదవు పట్ల ఆసక్తి పెంచే విధంగా ప్రోత్సహిస్తూ పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి తరగతి గదిలో డిజిటల్ బోర్డులు, చైల్డ్ కంప్యూటర్ ల్యాబ్‌లు, రోబోటిక్ ల్యాబ్‌లను ఏర్పాటు చేసి విద్యార్థులకు స్వాగతం పలికారు.

పాఠశాలల బలోపేతమే లక్ష్యం


పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నాయకులు

మధిర: నాణ్యమైన విద్యను అందిస్తూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రంగారావు పేర్కొన్నారు. శనివారం మధిర మండలంలోని పలు గ్రామాల్లోని ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచాలని, ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిలుకూరి సత్యనారాయణరెడ్డి, పోలె సుధాకర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు బ్రహ్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్, రాష్ట్ర బాధ్యులు వెంకటేశ్వరరావు, షేక్ మదార్, తూమాటి కృష్ణారెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అరుణాచలంకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఆర్టీసీ డీఎం యు.రాజ్యలక్ష్మి, అధికారులు

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి ఆర్టీసీ డిపో నుంచి జులై 8వ తేదీ రాత్రి అరుణాచలం పుణ్యక్షేత్రానికి ప్రత్యేక సూపర్‌లగ్జరీ బస్సు నడుపుతున్నామని డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి తెలిపారు. శనివారం కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. జులై 8న సాయంత్రం 7 గంటలకు సత్తుపల్లి ఆర్టీసీ డిపో నుంచి బయలుదేరి కానిపాకం, గోల్డెన్‌టెంపుల్ దర్శనాలు చేసుకొని 10వ తేదీన పౌర్ణమిరోజు అరుణాచలం చేరుకొని గిరిప్రదక్షిణ అనంతరం సత్తుపల్లికి బస్సు బయలు దేరుతుందని తెలిపారు. దీనికి గాను చార్జీలు పెద్దలకు రూ.5వేలు, పిల్లలకు 2,510లుగా నిర్ణయించినట్లు తెలిపారు. ఆన్‌లైన్ రిజర్వేషన్ కోసం టీజీఎస్ ఆర్టీసీ బస్సు.ఇన్‌లో లాగిన్ అయి 99599 సర్వీస్ నంబర్‌తో రిజర్వేషన్ చేయించుకోవచ్చని తెలిపారు. ఇతర ఖర్చులన్నీ భక్తులే భరించాలని తెలిపారు. వివరాలకు 9866619189కు సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో డిపో అధికారులు బాబురావు, ఆనందం, ఇజ్రాయిల్, పిచ్చారావు, హుస్సేన్, నందిని, కిన్నెర ఆనంద్ పాల్గొన్నారు.

'నక్సల్స్ పేరుతో నరమేధం సరికాదు'



మాట్లాడుతున్న హేమంతరావు

కొణిజర్ల: కేంద్రం నక్సలైట్ల పేరుతో వామపక్ష భావజాల మేధావులందరినీ చంపడం సరికాదని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు విమర్శించారు. శనివారం మండలంలోని పెద్దమునగాలలో పిట్టల రాంబాబు అధ్యక్షతన నిర్వహించిన సీపీఐ గ్రామ శాఖ మహాసభలో ఆయన మాట్లాడారు. అనేక మంది మేదావులు గొంతు విప్పకుండా అక్రమ కేసులు పెట్టి జైళ్లలో మగ్గేలా చేస్తున్నారన్నారు. స్వామినాధన్ కమీషన్ సిఫారసులు తక్షణమే అమలు చేయాలన్నారు. సీపీఐ వైరా నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎర్రా బాబు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. అనంతరం గ్రామ శాఖ నూతన కార్యదర్శిగా తలారి కృష్ణ, సహాయ కార్యదర్శిగా బన్నె నరసింహారావు, సుంకర రామకృష్ణలను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా నాయకులు ఏనుగు వెంకటేశ్వరరావు, మండల నాయకులు పాపగంటి సుదర్శన్, అచ్చెన శ్రీనివాసరావు, దాసరి పెద్ద వెంకయ్య, గంజి నరసయ్య, తుప్పతి కోటయ్య, ఏపూరి భాస్కరరావు,సోలో కోటయ్య, కొంగర వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.